డొక్కా సీతమ్మ గారి మధ్యాహ్న భోజన పథకానికి వన్నెతెస్తున్న లక్ష్మీ దేవమ్మ

గుంతకల్లు, నవంబర్ 7 (అనంత ప్రభ)
7-11-2025న పామిడి మండలం లోని కాళా పురం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు శుక్రవారం మధ్యాహ్నం విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించడం జరిగింది అక్కడ విద్యార్థులకు శుచి శుభ్రతతో ఎంతో రుచికరంగా భోజనాన్ని విద్యార్థులకు గత 20 సంవత్సరాలుగా వంటమనిషి లక్ష్మీ దేవమ్మ సేవలందించడం అమోఘమని కొనియాడారు రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా ఇలాంటి నిస్వార్థ సేవలనుంచి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు అనంతరం ఆమెను సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పి.పద్మజ ఆయా జె రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

సదుపాయాలు లేని బస్టాండు బస్సు ఆపితే 200 రూపాయలు ఇవ్వాలి

ఆదోని, నవంబర్ 7 (అనంత ప్రభ)
ఆదోని లో తిమ్మారెడ్డి బస్టాండ్ పాత ఓవర్ బ్రిడ్జి తయారైనప్పటి నుంచి ఓ రాజకీయ నాయకుడి అనువతితోనా? వాటాతోనా? తిమ్మారెడ్డి బస్టాండ్ తయారైంది.
ఆదోని నుంచి సిరుగుప్ప, రాయచూర్, మంత్రాలయం, బళ్లారి, ఆలూరు, గుంటకల్, అన్ని ప్రాంతాలకి అక్కడ నుంచి ప్రజలు ప్రయాణం చేస్తున్నారు, కానీ బస్టాప్ లో సదుపాయాలు లేదు, చెత్తాచెదారంతో నిండిపోయి ఉంటుంది, త్రాగడానికి నీరు లేదు, వర్షం వస్తే తలదాచుకోవడానికి షెడ్డు లేదు, టెంపర్వరి షెడ్డు వర్షం వస్తే నానాల్సిందే అక్కడ నిలబడితే ఏ కరెంట్ షాట్ కొడుతుందో కూడా తెలియదు, అన్ని వైర్లతో నిండిపోయింది, మహిళలకు బాత్రూం సదుపాయం లేవు, భరించలేని దుర్వాసనతో కూడుకున్నది బస్టాండ్ ప్రైవేట్ బస్సులన్నీ కూడా రోడ్డుపైన నిలబెడుతున్నారు, ట్రాఫిక్ జామ్ నిత్యం పత్తి ఫ్యాక్టరీలకు మార్కెట్ కమిటీ పోయేవారు చిన్న చిన్న పనులు చేసుకునే కూలీలు, స్కూలుకు పోయే చిన్నపిల్లలు అక్కడి నుంచే వెళ్లాలి, ఆ ప్రాంతం నుంచి బయటికి రావాలంటేనే ట్రాఫిక్ తో చాలా భయమేస్తుంది, ప్రైవేట్ బస్టాండ్, అని అధికారులు గానీ, రాజకీయ నాయకులు గాని మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు, అందువల్ల ఆడిందిఆట, పాడింది పాట, బస్టాండ్ నిర్వాహకులదే, అక్కడ వ్యాపారస్తుల నుండి పూలు, పండ్లు,అమ్మే వాళ్ళు మంచి ప్రతి ఒక్కరి నుంచి 200 రూపాయలు వసూలు చేస్తున్నారు, ప్రైవేట్ బస్సులు వస్తే (ఆంధ్ర బస్సులు కాకుండా) వేరే ప్రాంతం నుంచి వచ్చిన బస్సులు 200

రూపాయలు ఇస్తేనే బస్టాండ్లో ఆపాలి లేని పక్షంలో ఇక్కడ ఎక్కడ ఎక్కడ ఆపకూడదు అనే వారికి నిబంధన పెట్టి భయభ్రాంతులను గురి చేస్తున్నారు, ఈ మధ్యకాలంలో కర్ణాటక బస్సు డ్రైవర్లు కండక్టర్ తో వాదోపవాదులు జరిగి ఒకరు ఒక్కరు కొట్టుకునే సాయికి వెళ్లారు,ఆ విషయం బళ్లారి డిపో మేనేజర్ తెలిసి కర్ణాటక బస్సులు ఏవి కూడా తిమ్మారెడ్డి బస్టాండ్ బస్సులు లోపల ఆపకండి,అన్ని వాళ్లకు చెప్పడం జరిగినది, కావున వారు బయట రోడ్డుపైన బస్టాండ్ ముందు ఆపుతున్నారు అక్కడికి ప్రజలు ఆడవాళ్లు పిల్లలు రోడ్లకు అడ్డంగా బస్సు కోసం పరిగెత్తుతున్నారు, ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది పరిష్కారం మార్గం లేదా? అని ప్రజలందరూ వాపోతున్నారు, ఈ మధ్యకాలంలో రైచూర్ నుండి సిరుగుప్ప నుండి కర్ణాటక బస్సులు రావడం లేదు, బస్సులు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, కనీసం మన ఆదోని డిపో నుండి బస్సులు వదిలి ప్రజలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ప్రజలు విన్నవించుకుంటున్నారు

రాకెట్ల లో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం

ఉరవకొండ, నవంబర్ 7 (అనంత ప్రభ)
రాకెట్లలో డా. వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా డా. వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ జీవన ప్రమాణాలు పెరగడం జీవన శైలిలో మార్పులు రావడం వలన అసంక్రమిత వ్యాధులైన బిపి మధుమేహం క్యాన్సర్ లాంటివి గణనీయంగా పెరుగుతున్నవని అన్నారు. మనరాష్ట్రం లో కొత్త క్యాన్సర్ కేసులు ఎక్కువ నమోదు అవుతున్నవని అన్నారు దీనికి పరిష్కరం ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవరుకోవాలని క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షించుకోవలని అన్నారు
సి హెచ్ ఓ నాగరంగయ్య డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ ఎం డి. షఫీ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు నమలడం ధూమపానం చేయడం మొదలగు వాటి వలన నోటి క్యాన్సర్ రావచ్చు అని, ఆడ వారిలో రొమ్ము ,గర్భాశ క్యాన్సర్ వలన ఎక్కువగా మంది చనిపోవడం జరుగుతున్నదని అన్నారు.18 సంవత్సరాలు పై బడిన అందరూ అసంక్రమిత వ్యాధుల సర్వే లో పాల్గొని స్రీనింగ్ చేయించుకోవాలని తద్వారా క్యాన్సర్ ను తొలిదశలోనె గుర్తించి తగిన వైద్యం పొంది నయం చేసుకోవచ్చు అన్నారు
అనంతరం విద్యార్థుల తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైర్ శేఖర్ ఇంచార్జి హెచ్ ఏంఎం మహాలక్ష్మి ఉపాధ్యాయులు నవాజ్ ఈశ్వరయ్య తేజోవాణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలకు శ్రీకారం చుడతాం - ఎస్ఎఫ్ఐ

రాయదుర్గం, నవంబర్ 7 (అనంత ప్రభ)
జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఐదు రోజుల పాటు దాదాపు 500 కిలోమీటర్ల జీపు యాత్ర రాయదుర్గం పట్టానానికి చేరుకుంది. ఈ సందర్భంగా రాయదుర్గం పట్టణంలో జిపుయాత్ర ముగింపు సభను ఏర్పాటు చేశారు. ఈ ముగింపు సభకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ పాల్గొన్నారు. మొదట రాయదుర్గం పట్టణంలోనీ జూనియర్ కళాశాల నుండి పెద్ద ఎత్తున విద్యార్థుల ర్యాలీ ప్రదర్శన అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్, అనంతపురం జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ మాట్లాడుతూ! జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులపాటు ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర నిర్వహించామని అందులో విద్యారంగంలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. సంక్షేమ హాస్టల్లో విష సర్పాలకు నిలయాలుగా మారాయి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు శిధిలావస్థకు చేరుకున్నాయని కనీసం కళాశాలలో మధ్యాహ్న భోజనం తినేందుకు భోజనశాలలకు దిక్కులేని పరిస్థితికి చేరుకుందన్నారు. అలాగే కేజీబీవీలకు ఆట స్థలాలు లేవని రెగ్యులర్ అధ్యాపకులు లేని దుస్థితి నెలకొందన్నారు. ఇటువంటి సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు.
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ మాట్లాడుతూ! కరువుకు

ఏమైనా అనంతపురం జిల్లాలో విద్యారంగంలో అనేక సమస్యలు ఉంటే కనీసం పట్టించుకుండే పరిస్థితిలో కూటమి ప్రభుత్వం లేదన్నారు. 6800 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలో ఉంటే ఎస్ఎఫ్ఐ నిర్వహించిన చలో కలెక్టరేట్ సందర్భంగా తుతూ మంత్రంగా 400 కోట్లు మాత్రం విడుదల చేశారు. అలాగే ఓవైపు మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ పేరుతో త్రిబుల్ పి విధానాన్ని తీసుకొచ్చి మెడికల్ విద్యను అస్తవ్యస్తము చేస్తున్నారు. అలాగే జీవో నెంబర్ 17 18 రద్దు చేస్తామని చెబుతూ మరోవైపు జీవో నెంబర్ 20 21 22 లో తీసుకొచ్చి రాష్ట్రంలో రెండువేల పాఠశాలలను విలీనం చేశారన్నారు. ఇంటర్ కళాశాలల తమ మంత్రి నారాయణ కోసం సమయాన్ని మార్చివేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థునులకు తీవ్ర ఇబ్బందులపాలుకు గురి చేస్తున్నారన్నారు. అలాగే నెల్లూరు జిల్లాలో అయితే నేమి నారాయణ విద్యాసంస్థల్లో అయితేనేమి పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా విద్యాశాఖ మంత్రి స్పందించలేదన్నారు. ఇలాగే ఉంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలకు ఎస్ఎఫ్ఐ శ్రీకారం చుడుతుందన్నారు.
పరమేష్ మాట్లాడుతూ
జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులపాటు సంక్షేమ హాస్టల్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకుల పాఠశాలలు సందర్శించామన్నారు. ఒక్కొక్క విద్యాసంస్థల్లో ఒక్కో రకమైన ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. మొదట అనంతపురం పట్టణంలో ప్రారంభమైన యాత్ర గార్లదిన్నె మండలానికి చేరుకుందని అక్కడ మైనారిటీ గురుకుల పాఠశాలలో సమస్యలు తీవ్ర వేసుకొని కూర్చున్నాయన్నారు. అక్కడ ఆరు గదులు ఉంటే ఆ గదుల్లోనే తరగతి గదులు నిర్వహిస్తూ, అక్కడే హాస్టల్ గా విద్యార్థులు నిద్రిస్తూ, భోజనం టైం లో అక్కడే భోజనాలు చేసే దుస్థితి ఉందన్నారు. అలాగే సింగనమలలో విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ బైపీసీ కోర్సులు లేవని దీంతో అనంతపురం కేంద్రానికి వెళ్లే పరిస్థితి ఉందన్నారు. అలాగే తాడిపత్రి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆటస్థలం ఉన్నా కూడా చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తుందన్నారు. ఆ కళాశాల ముందు వైపు ఎమ్మెల్యే ఆస్మిత రెడ్డి గారు వెనుకల వైపు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి గారు ఉన్నారని వారు నిరంతరం విమర్శించుకోవడానికి తప్ప సమస్యలను పట్టించుకోకుండే పరిస్థితుల్లో లేనన్నారు. అలాగే యాడికి పట్టణంలో జూనియర్ కళాశాల లేదన్నారు. గుత్తి పట్టణంలో విద్యార్థునుల కళాశాలకు పోవడానికి దారి లేని పరిస్థితి ఉందన్నారు. అలాగే అనుబంధంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో లేక విద్యార్థులు చదువు ను ముగించుకునే పరిస్థితి ఉందన్నారు. గుంతకల్లు పట్టణంలో కూడా మైనారిటీ పాఠశాలకు భవనాలు లేని పరిస్థితులు ఉన్నాయని, జూనియర్ కళాశాలకు మరియు పాఠశాలకు అనుబంధంగా హాస్టల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ బాలికలు మరియు బాలుర కళాశాలకు బిల్డింగ్స్ లేక ఆరుబయటే చదువుకున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. అలాగే ఐటిఐ కళాశాలకు పక్కా భవనం లేదన్నారు. ఆత్మకూరు పట్టణంలో కేజీబీవీ విద్యార్థులకు ఆటస్థలం లేదని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే కళ్యాణదుర్గం పట్టణంలో సమస్యలకు కేంద్రంగా ఉందన్నారు. రాయదుర్గం పట్టణంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే గుమ్మగట్టు కనేకల్లు ప్రాంతాలకు గురుకుల పాఠశాలలో భవనాలు ఏర్పాటు చేయడం లో విఫలమయ్యారని అన్నారు. ఇలా అనంతపురం జిల్లా వ్యాప్తంగా విద్యారంగం సమస్యల వలయంలో చిక్కుకుందన్నారు. ఈ సమస్యలను ఒక డాక్యుమెంట్ రూపంలో జిల్లా కలెక్టర్ గారికి సమర్పిస్తామని ఈ సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు శివ, భీమేష్, అరుణ్ రషీద్, వంశి,శాంతిరాజ్ జిల్లా నాయకులు విజయ్, ఓము, శశివర్మ, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్‌ల భేటీ: కళ్యాణదుర్గం పర్యటన

ఉరవకొండ, నవంబర్ 7 (అనంత ప్రభ)
రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కళ్యాణదుర్గం పట్టణంలో జరగనున్న భక్త కనకదాసు జయంతి మహోత్సవంలో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేయగా, ఉరవకొండ ఎమ్మెల్యే, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆయనకు ఘన స్వాగతం పలికారు.
పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో స్వాగతం
నారా లోకేష్ రాక సందర్భంగా పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న మంత్రి పయ్యావుల కేశవ్, ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.
మంత్రి నారా లోకేష్ ఈ నెల 8వ తేదీ సోమవారం నాడు కళ్యాణదుర్గంలో జరిగే భక్త కనకదాసు జయంతోత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల మంత్రులు కొద్దిసేపు చర్చించుకున్నట్లు సమాచారం

శింగనమల మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

శింగనమల, నవంబర్ 7 (అనంత ప్రభ)
శింగనమల మండలకేంద్రం లొ శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏ డి ఈ రఘు తెలిపారు. శింగనమల విద్యుత్ సబ్ స్టేషన్ పరధి లోని %శ్రీశ్రీ%కెవి లైన్ మరమ్మతులు చేయనున్నారని, ఉదయం 09:00 గంటల నుండి 03:00వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నా అని తెలిపారు వినియోగదారులు సహకరించాలని కోరారు.

'150వ వందేమాతరం వార్షికోత్సవ వేడుకలు

ఉరవకొండ, నవంబర్ 7 (అనంత ప్రభ)
ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ లో 150వ వందేమాతరం వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం పంచాయతీ పాలక మండలి ఘనంగా జరుపుకొన్నారు.వేడుకల్లో భాగంగా సీనియర్ ఎలక్ట్రీషియన్ ఉక్కీసుల గోపాల్ తో కలసి వందేమాతరగీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనేటితో వందేమాతరం' గీతానికి 150 ఏళ్లునిండాయని తెలిపారు.
గీత ప్రాముఖ్య తను వివరించారు.
ఈ అమర గీతాన్ని బెంగాలీ రచయిత బంకిం చంద్ర ఛటర్జీ రచించారుని వార్డు సభ్యులు నిరంజన్ తెలిపారు.
ఈ గీతాన్ని నవంబర్ 7, 1875 న కూర్చారు. అందుకే, 2025 నవంబర్ 7 నాటికి ఈ గీతానికి సరిగ్గా 150 సంవత్సరాలు నిండాయని వేడుకలు జరుపుకోవడం సంతోషం అన్నారు..
లెనిన్ బాబు మాట్లాడు తూ
స్వాతంత్ర్య పోరాటంలో పాత్ర 'వందేమాతరం' గీతం స్వాతంత్ర్య పోరాటంలో లక్షలాది మంది సమరయోధులకు మనోబలాన్ని, స్ఫూర్తిని ఇచ్చే ఒక రణన్నినాదంగా మారిందని పేర్కొన్నారు.
వక్తలు గోపాల్, నిరంజన్ గౌడ్, లెనిన్ బాబు లు మాట్లాడు తూ ముఖ్యంగా 1905లో జరిగిన బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమం (స్వదేశీ ఉద్యమం) సమయంలో, ఈ గీతం యావత్ దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చి, దేశభక్తికి చిహ్నంగా నిలిచింది. ఈ కాలాన్ని చరిత్రకారులు 'వందేమాతర యుగమైందని వారు అభివర్ణించారు.
ఈ సందర్భంగా వక్తలు ఈ గీతాన్ని మొదటగా

1896లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించారని గుర్తు చేశారు.
జాతీయ గేయంగా గుర్తింపు
జాతీయ గేయం: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత, 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గీతాన్ని 'జనగణమన'తో సమానంగా గౌరవిస్తూ జాతీయ గేయం గా అధికారికంగా స్వీకరించిందని అలాగే.
ప్రపంచ గుర్తింపు: బీబీసీ వరల్డ్ సర్వీస్ నిర్వహించిన ఒక అంతర్జాతీయ పోల్‌లో, ప్రపంచ ప్రసిద్ధ జాతీయ గేయాలలో 'వందేమాతరం' రెండవ స్థానం దక్కించుకుందని తెలిపారు.
గీత రచన కు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా స్మారక కార్యక్రమాలు నిర్వహించాలని తలపెట్టిందనారుఅందుకే దేశ వ్యాప్తంగా సావజూహిక వందేమాతర గీతం ఆలపించినట్లు వక్తలు కొనియాడారు.స్మారక చిహ్నాలు: ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక ప్రత్యేక తపాలా బిళ్ళ మరియు నాణెంను కూడా ఆవిష్కరించారుని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో మిగతా సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆమిద్యాలలో ఘనంగా కడ్లే గౌరమ్మ వేడుకలు.

ఉరవకొండ, నవంబర్ 7 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని ఉరవకొండ మండల ఆమిద్యాల గ్రామంలో శుక్రవారం విద్యుత్ కాంతుల వెలుగులో కడ్లే గౌరమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు వీధుల నుంచి మేళ తాళాలతో కడ్లే గౌరమ్మకు హారతులు ఇచ్చి మొక్కబడును తీర్చుకున్నారు. సాయంత్రం పలు వీధి నుంచి మహిళలు హారతులతో గ్రామం కిటకిటలాడింది. ఈ సందర్భంగా కడ్లే గౌరమ్మ విగ్రహానికి వివిధ పుష్పాలతో, వివిధ చీరలతో ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు.

నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, నవంబర్ 7 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం పట్టణంలో రాష్ట్రస్థాయి శ్రీ శ్రీ భక్త కనకదాసు జయంతి మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ కు విచ్చేసిన రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికిన శింగనమల శాసనసభ్యులు ఎమ్మెల్యే.బండారు శ్రావణి శ్రీ